

2 లో..

## పాఠశాలలను తప్పనిసరిగా సందర్శించాలి

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
Yadadri Temple
మంగళవారం 06 జనవరి 2026 పేజీలు : 14

## ప్రజావాణి ఫిర్యాదులన్నీ
# వారం లోగా పరిష్కరించాలి




**పరిష్కరించిన ఫిర్యాదులకు ఆన్లైన్లోనే ఎండార్స్ మెంట్ ఇవ్వాలి**
**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ జనవరి 05 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులన్నీ వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పరిష్కరించిన ఫిర్యాదులకు ఆన్లైన్లోనే ఎండార్స్ మెంట్ ఇవ్వాలని, ఒకవేళ ఏదైనా ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే పరిశీలించి క్షేత్రస్థాయి నుండి రిపోర్టు తెప్పించి వెంటనే పరిష్కరించాలని చెప్పారు. జిల్లా అధికారులు, ఆర్డీవోలు, సబ్ కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రజావాణి ఫిర్యాదులపై ఎప్పటి కప్పుడు సమీక్షించాలన్నారు. పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున ప్రజావాణిలో...మిగతా 2లో



## కోతుల బెడదకు వినూత్న
# పరిష్కారం

**చింపాంజీ వేషంతో కోతుల బెడదకు చెక్ పెట్టుతున్న మాజీ వార్డు సభ్యుడు**



2

## ఓటర్ లిస్ట్ పై అఖిలపక్ష
# సమావేశం

**చిట్యాల జనవరి 05 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల ఓటర్ లిస్ట్ పై అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఎం, సిపిఐ, బీఎస్పీ పార్టీలు వారి వారి అభిప్రాయాలు తెలియజేయడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ పార్టీ ప్రతినిధులతో ఓటర్ లిస్ట్ పై మార్పులు చేర్పులు తొలగించడం వార్డు యొక్క హద్దులు మ్యాపింగ్ గురించి ప్రజాప్రతినిదుల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, ఎద్దులపూరి కృష్ణ, కోనేటి కృష్ణ, బొబ్బిలి రాంరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పొన్నం లక్ష్మయ్య, రుద్రవరం యాదయ్య, బిజెపి పార్టీ చికిలం మెట్ల అశోక్, పల్లా వెంకన పాల్గొన్నారు



## అమెరికా దాడి ఖండన: సిపిఎం నిరసన

**భూదాన్ పోచంపల్లి, జనవరి 05 (ప్రజాజ్యోతి)**

పట్టణంలో సీపీఎం పార్టీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలతో వెనిజులా అధ్యక్షుడు మధురోను అరెస్ట్ చేయడం చమురు దోపిడీ ప్రయత్నం అని, ప్రపంచ ప్రజాస్వామ్యానికి ముప్పు అని ఖండించారు. మధురోను వెంటనే విడుదల చేయాలని, ఐక్యరాజ్యసమితి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.






## నేటి ప్రజావాణికి 78 ఫిర్యాదులు

2 లో..

# కోతుల బెడదకు వినూత్న పరిష్కారం

## చింపాంజీ వేషంతో కోతుల బెడదకు చెక్ పెట్టుతున్న మాజీ వార్డు సభ్యుడు



**తుంగతుర్తి, జనవరి 5,(ప్రజా జ్యోతి):**

గ్రామంలో కోతుల బెడద రోజు రోజుకూ పెరిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సమస్యకు వినూత్నంగా స్పందించిన మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు చంటి అంజయ్య కోతులను తరిమేందుకు కొంత నగదును వెచ్చించి తెప్పించుకున్న దుస్తులతో స్వయంగా చింపాంజీ వేషం ధరించి గ్రామ వీధుల్లో తిరిగారు. ఆయన చొరవతో కోతులు భయపడి అడవివైపు తరలిపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన శైలిలో ముందుకొచ్చిన మాజీ వార్డు సభ్యుడిపై గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులన్నీ వారంలోగా పరిష్కరించాలి

### పరిష్కరించిన ఫిర్యాదులకు ఆన్లైన్లోనే ఎండార్స్ మెంట్ ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేకించి ఎప్పటికప్పుడే ఫిర్యాదుదారుకు సమాచారం చెప్పేలా డి ఆర్ డి ఓ, గృహ నిర్మాణ శాఖ పీడీలు లాప్టాప్ తో సహా ఒక మనిషిని ప్రజావాణిలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి సోమవారం ముఖ్యమైన అంశాలు, నివేదికలు, పథకాల అమలు తదితర అంశాల పై ప్రజావాణి తర్వాత జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో సమీక్షించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన సమాచారంతో జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. సర్పంచులకు శిక్షణ ఇచ్చేందుకుగాను జిల్లా కేంద్రంలో రెండు వేదికలను గుర్తించడం జరిగిందని, అలాగే వార్డు సభ్యులకు కూడా శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలలో ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి సంబంధిత మున్సిపల్ మండలాల ప్రత్యేక అధికారులు సమీక్షించి తనకు నివేదిక సమర్పించాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాలను సందర్శించి నిర్దేశించిన ప్రొఫార్మ లో నివేదిక సమర్పించాలని, విద్యార్థులకు సంబంధించిన సమస్యలన్నీ అడిగి తెలుసుకుని పంపించాలన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలు మెరుగు కావాలని చెప్పారు. మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక పాత్ర పోషించాలని కోరారు. ముఖ్యమైన ప్రభుత్వ పథకాల పై ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుందని, నెలకు ఒకసారి తహసిల్దార్లు, ఎంపీడీవోలతో విడివిడిగా సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అధికారులందరూ ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, చండూరు ఆర్డిఓ శ్రీదేవి, జిల్లా అధికారులు, ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సోమవారం 118 ఫిర్యాదులు స్వీకరించగా ,జిల్లా అధికారులకు 65,రెవిన్యూ అధికారులకు 53 ఫిర్యాదులు వచ్చాయి.

# మండల విద్యాశాఖ అధికారులు పాఠశాలలను తప్పనిసరిగా సందర్శించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ జనవరి 05 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

మండల విద్యాశాఖ అధికారులు నెలలో వారి పరిధిలోని పాఠశాలలను తప్పనిసరిగా సందర్శించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. ముందస్తు అనుమతి లేకుండా ఉపాధ్యాయులు, ఎంఈఓ లు సెలవు పై వెళ్లకూడదని ,జిల్లాలో టాయిలెట్ లేని పాఠశాల ఉండరాదని, విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడంలో భాగంగా హెడ్మాస్టర్లతో తరచూ సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విద్యాశాఖ ద్వారా అమలు చేస్తున్న పీఎం శ్రీ పాఠశాలలు, టాయిలెట్స్, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వివిధ పథకాల కింద పాఠశాల విద్యార్థులకు మంజూరు చేసిన నిధులన్నీ సద్వినియోగమయ్యేలా చూడాలని, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్, బాలికల ఆరోగ్యం, శానిటేషన్, సైన్స్, మ్యాథ్స్, సర్కిల్స్ నిర్వహణ, ఎక్స్పోజర్ విజిట్లు, స్పోర్ట్స్ మెటీరియల్, స్కౌట్స్ అండ్ గైడ్స్, సెల్ఫ్ డిఫెన్స్, మాక్ పార్లమెంట్ నిర్వహణ, సేఫ్టీ క్లబ్బుల ఏర్పాటు, టీచర్ పేరెంట్స్ మీటింగ్ లు, తదితర విషయాలపై సమగ్రంగా సమీక్షించారు. బాలికల హైజీన్, శానిటేషన్ ఆరోగ్యం విషయంలో రాజీ పడవద్దని, మ్యాథ్స్, సైన్స్ సర్కిల్ల వల్ల నూతన ఆవిష్కరణలు చేసే విధంగా విద్యార్థులను తయారు చేయాలని, విద్యార్థులకు ప్రఖ్యాత ప్రదేశాలు, స్థలాలు సందర్శించడం ద్వారా సమాజంపై అవగాహన కలిగే విధంగా ఎక్స్పోజర్ విజిట్లు నిర్వహించాలని, వీటిని నెల 17, 18 లో పూర్తి చేయాలన్నారు. స్పోర్ట్స్ మెటీరియల్, స్కౌట్స్ అండ్ గేమ్ మెటీరియల్ నాణ్యతతో



ఉండాలన్నారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలకు మంజూరు చేసిన మెటీరియల్ అంతా సరిచూసుకోవాలని, జిల్లాలో ఇంకా మెటీరియల్ తెప్పించని పాఠశాలలన్నీ ఈ నెల పది లోపల తెప్పించడమే కాకుండా, స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. సెల్ఫ్ మాక్ పార్లమెంట్ తదితర కార్యక్రమాలను ద్వారా మహిళా విద్యను ప్రోత్సహించేందుకు పరోక్షంగా ఉపయోగపడతాయని, సేఫ్టీ క్లబ్ ల నిర్వహణ, ఆయా అంశాలపై నిష్ణాతులను పిలిపించి విద్యార్థులకు సెమినార్లు ఏర్పాటు చేయాలని, పాఠశాల విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రతి పాఠశాలలో వాల్ ను ఏర్పాటు చేసి వారికి నచ్చిన విధంగా బొమ్మలేసేలా చూడాలన్నారు. తల్లిదండ్రుల సమావేశాలను అర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. చిన్నచిన్న కారణాలవల్ల జిల్లాలో మూతబడిన టాయిలెట్స్ అన్నింటిని తిరిగి వినియోగం లోకి తెచ్చేందుకు పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ ద్వారా అంచనాలు వేయించి సమర్పించాలని, జిల్లాలో టాయిలెట్ లేని పాఠశాల అన్నది ఉండకూడదని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, ఎంఈఓ లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# వాటర్ ట్యాంకు శుభ్రంగా ఉండాలి

శ్రీనివాసపురం గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు

ఆలేరు జనవరి 5 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు గ్రామపంచాయతీ సిబ్బందితో వాటర్ ట్యాంకును శుభ్రంగా కడిగి క్లోరోనైజేషన్ వేశారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లావణ్య ,రవి, ఆంజనేయులు ,కనకయ్య, సతీష్ ,పరశురాములు, ఆంజనేయులు ,పోచయ్య , వాటర్ మిలన్ సంజీవులు రవి నరసయ్య తదితరులు పాల్గొన్నారు




# నేటి ప్రజావాణికి 78 ఫిర్యాదులు

### ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ _.సీతారామారావు

సూర్యాపేట కలెక్టరేట్,జనవరి05(ప్రజాజ్యోతి):సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని,వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్ లో ఉన్న పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని అలాగే రాష్ట్ర స్థాయి ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబంధించి 26 దరఖాస్తులు,జిల్లా పంచాయతీ అధికారి 8, డి డబ్ల్యు ఓ 5, డి ఆర్ డి ఏ 3 మిగిలిన 36 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని,మొత్తం 78 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆర్డీఓ వేణు మాదవ్,ఇంచార్జ్ డిఆర్డిఏ పిడి శిరీష,మహిళా సంక్షమ అధికారి కే.నర్సింహారావు, హౌజింగ్ పిడి సిధార్థ, జిల్లా వెటర్నరీ అధికారి శ్రీనివాస్, సిపిఓ కిషన్ నాయక్, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సిరిపురంలో రైతుల ఆందోళన

రామన్నపేట జనవరి 5 ( ప్రజా జ్యోతి)



మండలంలోని సిరిపురం గ్రామంలో సిరిపురం –పెద్ద కాపర్తి రోడ్డు ధర్మారెడ్డి పల్లి కాల్వ పై కల్వర్టు నిర్మాణ పనులు ఇరువైపులా రోడ్డుకు ఒక మీటర్ లోతులో సింగిల్ ట్రాక్ కల్వర్టు నిర్మించడంపై రైతులు ఆందోళన చేపట్టి కల్వర్టు ముందు ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మీటర్ లోతు సింగిల్ ట్రాక్ కల్వర్టు రోడ్డుకు క్రాస్ గా నిర్మించడంతో లోడ్ ట్రాక్టర్లు, ఆటోలు, వాహనాలు రోడ్డు ఎక్కే పరిస్థితి లేదన్నారు. వర్షాకాలం వస్తే అటు నుండి ఇటు నుండి నీరు కల్వర్టుపై చేరి రాకపోకలు నిలిచిపోతాయని ఆందోళనకు దిగారు. అధికారులు పర్యవేక్షణ లేకుండా రోడ్డుకు క్రాస్ గా సింగిల్ కల్వర్టు నిర్మించారని ఆరోపించారు. కాంట్రాక్టర్, వారికి సంబంధించిన వ్యక్తులు నిర్లక్ష్యంగా పొంతనలేని సమాధానం చెబుతున్నారని అన్నారు.అధికారుల పర్యవేక్షణ లేకపోవడం ఇష్టానుసారంగా పనులు చేపడుతున్నారని వారు ఆరోపించారు. వెంటనే అధికారులు పరిశీలించి డబుల్ లైన్ కల్వర్టును మీటర్ ఎత్తులో నిర్మించాలని రైతులు డిమాండ్ చేశారు. నిర్మాణ పనులు చేపట్టే వరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ అఖిలపక్ష నాయకులు ఉపసర్పంచ్ మూడు దుడ్లే అనూష రమేష్, బండ శ్రీనివాస్ రెడ్డి, కూనూరు ముత్తయ్య, ఏళ్ల సంజీవరెడ్డి, బల్గూరి అంజయ్య, గుంటోజు కృష్ణమాచారి, ఏలే వెంకట నరసయ్య, కట్ల శేఖర్ రెడ్డి రమేష్ నర్ర నర్సిరెడ్డి , ఎల్లా మల్లారెడ్డి గజం సత్యనారాయణ, మోటే మల్లేశం , అప్పం వెంకటేశం, దూలం రవి, శ్రీనివాస్ పబ్బు మల్లయ్య కట్ల లక్ష్మరెడ్డి కూనూరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# హలో కామ్రేడ్ చలో ఖమ్మం

నాంపల్లి, జనవరి,05(ప్రజా జ్యోతి):

భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాల ముగింపు సభ ఈనెల 18న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్ అంజయ్య చారి పిలుపునిచ్చారు. సోమవారం నాడు నాంపల్లిలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణత్యాగాలతో మూడు వేల గ్రామాలలో భూస్వాముల, దొరల ఆగడాల నుండి ప్రజలను విముక్తి కల్పించి, భూమిలేని పేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన మహత్తర చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీది అన్నారు.లక్షలాది మందితో భారీ బహిరంగ సభకు మండలం నుండి వేలాది మంది తరలి రావాలని కోరారు.

# కాలమానిని ఆవిష్కరించిన సర్పంచ్ జేరిపోతులభారత్ గౌడ్




నార్కట్ పల్లి, జనవరి 5 (ప్రజా జ్యోతి ):

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండల గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం ‹మన తెలంగాణ› క్యాలెండర్ను నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరి పోతుల భరత్ గౌడ్, మరియు పాలకవర్గ సభ్యులతో కలిసి, మన తెలంగాణ పత్రిక దేవరశెట్టి నారాయణతో కాలమానని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల గుండెచప్పుడు ఎప్పటికప్పుడు తెలుగు ప్రజలకు అందిస్తున్న మన తెలంగాణ ‹పత్రికకు ఆదరణ ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుభాన్, వెంకటయ్య, వార్డు మెంబర్లు, పరి పాటి సైదులు యాదవ్, మంటిపల్లి శ్రీనివాస్, బకరం జనార్ధన్, వడ్డే గోని రామలింగం, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది. ఎండి షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మెడికల్ అసోసియేషన్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన యువనేత సిద్ధార్థ

మిర్యాలగూడ, జనవరి 05,( ప్రజాజ్యోతి ):

పట్టణంలో సోమవారం మిర్యాలగూడ మెడికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.యూనియన్ అధ్యక్షునిగా కొంపెల్లి గోవర్ధన్, ఉపాధ్యక్షులుగా చిదిరాల శ్రీనివాస్, జనరల్ సెక్రటరి గా శ్రీధర్, ట్రెజరర్ గా నల్లమెల్ల నరేష్,ఆర్గనైసింగ్ సెక్రటరి గా ఎండి.రషీద్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర నాయకుడు, యువనేత నల్లమోతు సిద్ధార్థ ని మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని సిద్ధార్థ శాలువాతో ఘనంగా సన్మానించి , శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మిర్యాలగూడ లో ఎటువంటి సమస్యలు మీ దృష్టికి వచ్చినా యూనియన్ తరుపున సున్నితంగా పరిష్కరించి మెడికల్ యాజమాన్యాల కు అందుబాటులో ఉండా లని సూచించారు. ఈ కార్యక్రమములో ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి.షోయబ్, కుటాల రాంబాబు,దెందే నరసింహ తదితరులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టి కృషి అవసరం

## రోడ్డు భద్రతా మాస ఉత్సవాల్లో ప్రతిజ్ఞ చేయించిన న్యాయమూర్తి ఎండి గౌస్ పాషా

తుంగతుర్తి, జనవరి 5,(ప్రజా జ్యోతి):





నివారించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎండి గౌస్ పాషా న్యాయమూర్తి పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాస ఉత్సవాల సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిర్వహించిన ర్యాలీలో న్యాయమూర్తి పాల్గొని మాట్లాడుతూ...వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్–సీట్‌బెల్ట్‌ల నిర్లక్ష్యం వల్ల అనేక విలువైన ప్రాణాలు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు నియమాలను గౌరవిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, సమిష్టి కృషితోనే సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపర్తి జ్ఞాన సుందర్, వైస్ ప్రసిడెంట్ _. వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ పర్వీన్, జె.కుమార స్వామి, టి. సత్యానారాయణ, సైక్రటరీ రవికుమార్, కోశాధికారి కారి సతీష్ లైబ్రరీ సెక్రటరీ రాజారామ్, వజీర్,కోర్టు కానిస్టేబుల్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ

కోదాడ టౌన్, జనవరి 5 (ప్రజా జ్యోతి):

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సీనియర్ సివిల్ జడ్జి _.సురేష్ అన్నారు. సోమవారం రోడ్డు భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.కోదాడ కోర్టు ప్రాంగణం నుంచి ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం (నాగార్జున హోటల్ సెంటర్) వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, ట్రాఫిక్ పోలీసులు, పారా లీగల్ వాలంటీర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి _.సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ పిలుపు మేరకు రోడ్డు సురక్ష అభియాన్‌లో భాగంగా ప్రజల్లో రోడ్డు భద్రతపై, చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. వాహనాలను ఎడమ వైపున నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ముగ్గురు ఒకే వాహనంపై ప్రయాణించకూడదని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. రోడ్డు భద్రతా విషయంలోఅందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి _.భవ్య, అదనపు జూనియర్ సివిల్ జడ్జీలు ఎం.డి.ఉమర్, ఎస్.డి.జాకియా సుల్తానా, ద్వితీయ శ్రేణి మేజిస్ట్రేట్ సి.హెచ్.సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, యడ్లపల్లి వెంకటేశ్వరరావు, కోదూరు వెంకటేశ్వరరావు, చలం, గట్ల నర్సింహారావు, షేక్ రహీం, పాషా, బండి వీరభద్రరావు పాల్గొన్నారు. అలాగే ట్రాఫిక్ ట్రాఫిక్ ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి, పట్టణ ఎస్ఐ హనుమాన్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ గంట సత్యనారాయణ, కోర్టు, పోలీసు సిబ్బంది, మండల న్యాయ సేవా కమిటీ సిబ్బంది మౌనిక, ఫర్వీన్, శైలజ, వాలంటీర్లు మజార్, సైదమ్మ, విజయరావు, కోటయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఇళ్లున్న ప్రజలపై కబ్జా ముద్ర అన్యాయం

## కోదాడ పెద్ద చెరువు పేరుతో కుటుంబాలను వేధిస్తున్నారు

## కాంగ్రెస్ నేత అంబటి కర్ర శ్రీనివాసరావు

**కోదాడ టౌన్, జనవరి 05 ( ప్రజా జ్యోతి):**

కోదాడ పెద్ద చెరువు పేరుతో చెరువు పక్కన నివసిస్తున్న కుటుంబాలను కబ్జాదారులుగా ముద్రవేసి నోటీసులు జారీ చేయడం తీవ్రమైన ప్రజా సమస్యగా మారిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపిటిసి అంబటి కర్ర శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. చట్టబద్ధంగా కొనుగోలు చేసిన స్థలాల్లో దశాబ్దాలుగా జీవిస్తున్న ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం అన్యాయమని అన్నారు.సోమవారం కోదాడ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వాజిద్ అలీకి వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు 50 సంవత్సరాల క్రితమే నాగుబండి రంగ రామ్మూర్తి, లక్ష్మయ్య తదితరుల వద్ద నుంచి ప్రజలు ఈ స్థలాలను కొనుగోలు చేశారని తెలిపారు. అప్పటి నుంచి అధికార అనుమతులతోనే ఇళ్ల నిర్మాణాలు



జరిగాయని, అన్ని ఇంట్లకు ఇంటి నంబర్లు, కరెంట్ కనెక్షన్లు ఉన్నాయని పేర్కొన్నారు. మున్సిపాలిటీ ద్వారా రోడ్లు వేసి, పన్నులు వసూలు చేస్తున్న అధికారులు ఇప్పుడు ఒక్కసారిగా చెరువు కబ్జా అంటూ నోటీసులు ఇవ్వడం ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు. ప్రతి స్థలానికి సంబంధించి లింకు డాక్యుమెంట్స్ స్పష్టంగా ఉండగా కూడా సమస్యను సృష్టించడం సరికాదని చెప్పారు.ఇది కేవలం భూమి అంశం మాత్రమే కాకుండా, వందలాది కుటుంబాల జీవన భద్రతకు సంబంధించిన సమస్యగా మారిందని అంబటికర్ర శ్రీనివాసరావు అన్నారు. అధికారులు మానవీయ దృష్టితో వ్యవహరించి, వాస్తవాలను పరిశీలించి, బాధిత ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల ఇళ్లకు, హక్కులకు ఎలాంటి ముప్పు రానివ్వబోమని, కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తిగా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.

# మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై రాజకీయ పార్టీలతో సమీక్ష

**కోదాడ టౌన్, జనవరి 05 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పురపాలక సంఘాలకు నిర్వహించనున్న 2వ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కోదాడ పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం పట్టణంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఏ. రమాదేవి పాల్గొని ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలక అంశాలపై వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, ఆదేశాల ప్రకారం 01-10-2025 నాటికి ఉన్న ఓటర్ల జాబితా ఆధారంగా, కోదాడ పట్టణంలోని 35 వార్డులకు వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి 01-01-2026 న అధికారికంగా ప్రచురించినట్లు తెలిపారు.ప్రస్తుతం ప్రచురించిన ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు, మార్పులు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత వ్యక్తులు నిర్దిష్ట గడువులో ధరఖాస్తులు సమర్పించాలని సూచించారు. అందిన అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం తుది ఓటర్ల జాబితాను 10-01-2026 న విడుదల చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ




చేయదలచిన అభ్యర్థులు, ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారిక ప్రకటన జారీ చేయకముందే తమ పేరుపై తప్పనిసరిగా కొత్త బ్యాంకు ఖాతా ప్రారంభించుకోవాలని తెలిపారు. ఎన్నికల ఖర్చుల నిర్వహణకు ఇది అత్యవసరమని పేర్కొన్నారు. అలాగే మున్సిపాలిటీకి సంబంధించిన ఎలాంటి బకాయిలు లేనట్లు నో-డ్యూస్ సర్టిఫైట్, రిజర్వ్ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రాలు ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుంచి వంగవీటి రామారావు, పాలూరి సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ నుంచి షేక్ నయీమ్, కర్ల సుందర్ బాబు, బీజేపీ నుంచి వి. పరశురాం, ఓ. లక్ష్మణ్, తెలుగుదేశం పార్టీ నుంచి ఓరుగంటి ప్రభాకర్ రావు, సీపీఐ నుంచి షేక్ లతీఫ్, సీపీఎం నుంచి యం. ముత్యాలు, బీఎస్పీ నుంచి . వీరస్వామి తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.అలాగే ట్రైనీ కమిషనర్లు వై. నవీన్, యస్. కోటేశ్వరరావు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ డి. శారద, రెవెన్యూ అధికారి యన్. అనిత, టౌన్ ప్లానింగ్ అధికారి యం. ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్లు సి.హెచ్. సోమయ్య, సి.హెచ్. రాజయ్య, షేక్ హమీద్ బాబా తదితర మున్సిపల్ హాజరయ్యారు.

# ఫాతిమా శేక్ జయంతి అధికారికంగా నిర్వహించాలి

**భువనగిరి,జనవరి 5**

(ప్రజాజ్యోత మైనార్టీ జర్నలిస్ట్ ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా,కమిటీ ఆధ్వర్యంలో భారతదేశపు తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జన్మదినం ఈ నెల 9 నాడు ఉన్నందున వారి జన్మదిన,కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించలని కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ అధ్యక్షుడు ఎండి సజావుద్దీన్ మాట్లాడుతూ ఫాతిమా షేక్ భారతదేశపు తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే తో కలిసి మహిళలను విద్యావం తులుగా చేయడము మరియు మహిళలలో విద్యను ప్రోత్సహించడానికి అనేక ప్రయత్నాలు చేసి ఆనాటి కాలంలో మహిళలకు విద్యను



అందించడానికి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని ఎదుర్కొని సమాజ శ్రేయస్సు మరియు అసమానతలను తొలగించి మహిళల విద్యాభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేసిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ షేక్ హమీద్ పాషా,గౌరవ సలహాదారుడు ఇబ్రహీం బియబాని, కోశాధికారి బైరపక సిరిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో అభ్యంతరాల పరిష్కారానికి పక్కా చర్యలు

క్షత్రస్థాయిలో పరిశీలించి తప్పులు సరిదిద్దుతాం

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

నందికొండ కమిషనర్ చింతా వేణు

**నాగార్జునసాగర్ జనవరి 5 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనే ధ్యేయంగా యంత్రాంగం పనిచేస్తోందని మున్సిపల్ కమిషనర్ చింతా వేణు తెలిపారు,సోమవారం నందికొండ మున్సిపల్ కార్యాలయంలో



ఎలక్టోరల్ రోల్ ఓటర్ల జాబితా ప్రచురణ,దానిపై ఉన్న అభ్యంతరాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నేతలు జాబితాలోని పలు అంశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు,ఈ నేపథ్యంలో కమిషనర్ మాట్లాడుతూ క్షత్రస్థాయి తనిఖీల ద్వారానే తుది జాబితా నిర్ణయం అవుతుందని ఆయన వెల్లడించారు రాజకీయ పార్టీలు ఇచ్చిన ప్రతి అభ్యంతరాన్ని మేము పరిగణలోకి తీసుకుంటాం కేవలం కార్యాలయానికే పరిమితం కాకుండా,ప్రతి ఫిర్యాదును క్షత్రస్థాయిలో విచారించి,తప్పులను సరిదిద్దుతాం అని స్పష్టం చేశారు,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే తమ ప్రాధాన్యత అని ఆయన పేర్కొన్నారు. అలాగే ఈ సమావేశంలో అందిన ఫిర్యాదులు,అభ్యంతరాలను ఏమాత్రం జాప్యం చేయకుండా తక్షణమే జిల్లా ఎలక్షన్ సెల్‌కు పంపాలని కార్యాలయ సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.ఎన్నికల నిబంధనల మేరకు గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు, ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, వివిధ పార్టీల ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నాంపల్లి,జనవరి,05(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రానికి చెందిన ఎదుళ్ల సైదులు ఆదివారం రాత్రి మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక వార్డు సభ్యురాలు గాదెపాక వైష్ణవి శ్రీకాంత్, సోమవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు .అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎదుల్ల రాములు, నాంపల్లి రమేష్, గాదెపాక శ్రీరాములు, రమేష్, ఎదుల్ల జంగయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ 100సంవత్సరాల ముగింపు వేడుకలను విజయవంతం చేయండి

**కోదాడ టౌన్,జనవరి 05 (ప్రజా జ్యోతి):**

కోదాడ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు ముగింపు వేడుకల సందర్భంగా జనవరి 18 వ తారీకున ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోదాడ మండల కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి బత్తినేని హనుమంతరావు సహాయ కార్యదర్శి పోతురాజు రాజేశ్వరరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు సోమవారం కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మర గ్రామంలో స్థానిక బత్తినేని శ్రీనివాసరావు నివాస గృహములో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ 19 25 డిసెంబర్ 26వ తారీకు ఉత్తరప్రదేశ్లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ ఆనాటి నుండి నేటి వరకు దేశంలో అంటరానితనము కులవివక్షత జరగాలని దున్నేవానికే భూమి కావాలని వ్యవసాయ కూలీలు పారిశ్రామిక కార్మికులు కూలిరెట్లు పెంచాలని సమసమాజ స్థాపన జరగాలని నిరంతరం పేదల పక్షన పోరాటం నిర్వహించిన ఏకైక ఎర్ర జెండా కమ్యూనిస్టు పార్టీ అని అని తెలిపారు, జనవరి 18 వ తారీకు ఖమ్మం మహానగరంలో ఐదు లక్షల మంది కార్యకర్తలతో జరిగే భారీ బహిరంగ సభను కోదాడ మండలం నుండి భారీ ఎత్తున తరలి ఖమ్మం సభను విజయవంతం చేయాలని తెలిపారు మండల పరిధిలో ఉన్న



మండల పరి ధి ఉన్న అన్ని గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు మహోత్సవాలను పండుగ వాతావరణంలో జరుపుకోవాలని నూతన జండాల దిమ్మెల ఏర్పాటు చేసుకోవాలని గ్రామ పుర వీదులలో ఎర్ర తోరణాలతో అలంకరించుకొని ఖమ్మం కదం తొక్కాలని కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ , అల్వాల్ పురం గ్రామ కార్యదర్శి గొను నగేష్, గొట్టేముక్కల కోటి నారాయణ బత్తినేని శ్రీనివాసరావు,రాయపూడి కాటంరాజు, పాల్గొన్నారు.

## ఎస్టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

చింతలపాలె జనవరి 5 (ప్రజా జ్యోతి) : చింతలపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 2026వ సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్,డైరీలను సోమవారం మండల విద్యాధికారి నారపరాజు శ్రీనివాస్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని విద్యాభివృద్ధికి ఎస్టీయూ ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ ముందుండి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. జిల్లాలో చింతలపాలెం మండలాన్ని విద్యా పథంలో అగ్రస్థానంలో నిలపడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఉస్తేల నారాయణ రెడ్డి, చింత్రియాల రవి, ఎస్టీయూ రాష్ట్ర మహిళా కో–కన్వీనర్ వెంకటరమణ, జిల్లా నాయకులు ఓరుగంటి నాగేశ్వరరావు, క్రాంతి కుమార్, బాలు, మంచికంటి కళావతి, మానస, నాగు, సురేష్, నారాయణరావు, శ్రీనివాసాచారి, నిర్మలా కుమారి, ఉస్మాన్, పెండెం శ్రీనివాస్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# ఫీజులు కట్టాలని వేధిస్తున్న కార్పొరేట్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

## ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య కి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగం గౌడ్

**మిర్యాలగూడ, జనవరి 05,( ప్రజాజ్యోతి ):**

కార్పొరేట్ జూనియర్ కళాశాలలు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ విద్యార్థులను, వారి యొక్క తల్లిదండ్రులను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నాయని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు.విద్యా సంవత్సరం పూర్తి కాకముందే పూర్తి ఫీజులు కట్టాలని విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తూ రికార్డ్స్ ఇవ్వకుండా మానసికంగా వేధిస్తున్నా యని ఇలా వేధింపులకు గురి చేస్తున్న కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం నాంపల్లి లోని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కార్యాలయంలో ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు.రాష్ట్రంలోవిద్యా శాఖ మంత్రి లేకపోవడం వల్ల కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు ఇష్టా రాజ్యంగావ్యవహారిస్తునాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫీజులు మొత్తం ఒకే సారి కట్టాలని ఒత్తిడి చేసే కళాశాలలపై తప్ప కుండా చర్యలు తీసుకుం టామని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణా ఆదిత్య సానుకూలంగా స్పందించినట్లు లింగం గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్ ఉన్నారు.



# తప్పుల తడకగా ఎలక్షన్ గైడెన్స్

**ఆలేరు జనవరి 5 (ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ ముసాయిదా ఓటర్ లిస్టు తప్పులతడకగా ఎలక్షన్ గైడెన్స్ వ్యతిరేకంగా ఉన్నందున అఖిలపక్ష ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ లెక్క ప్రకారం 13670 ఓట్లు ఉండగా రెండో వార్డులో 970 మరియు 11 వార్డులో 1235 మరియు 12 వ వార్డులో అస్తవ్యస్తంగా ఒకే కుటుంబం లో ఒకే హౌస్ నెంబర్ భర్త ఒక వార్డులో భార్య ఇంకో వార్డులో పిల్లలు ఇంకో వార్డులో మూడు నాలుగు వార్డులలో రాయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కొలనుపాక రోడ్డు ఫస్ట్ వార్డు రంగనాయక గుడి వెనుక నుండి పాత మున్సిపల్ ఆఫీస్ వరకు 12వ వార్డు ఇప్పటి లిస్టులో 12వ వార్డు పదో వార్డుగా ఓట్లు మాత్రం అవే ఓటు కానీ అట్టి వార్డును పదో వార్డుగా చూపినారని గతంలో 9వ వార్డు ఇప్పుడు 12వ వార్డుగా చూపుతున్నారన్నారు. ఇలా ఓటర్ లిస్టును అధికారులు నిబంధనలకు విరుద్ధంగా తయారు చేసినందున అట్టి లిస్టును సవరించాలని వివిధ పార్టీల నాయకులు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ , బిజెపి జిల్లా నాయకులు దశరథ, పట్టణ అధ్యక్షుడు ఇక్బాల్ టిడిపి పట్టణ అధ్యక్షుడు సంతోష్, బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ రాములు, టిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి సంపత్ కుమార్, రమేష్ సామిరెడ్డి శంకర్ భాస్కర్ ఆనంద్ వెంకటేష్ సంపత్ రాజేష్ వెంకటేష్ సంపత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఓటర్ల జాబితా పై అఖిలపక్ష సమావేశం

**హాలియా,జనవరి5(ప్రజా జ్యోతి)**

: తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ జారీ చేయడంతో మున్సిపాలిటీ అధికారులు ఓటర్ల జాబితాను విడుదల చేశారు.ఈనెల 11 న లేదా సంక్రాంతి పండుగ తరువాత ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో సోమవారం జిల్లా ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన మున్సిపాలిటీ సమావేశ మందిరంలో అఖిలపక్ష పార్టీల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేషానికి కాంగ్రెస్ బీఆర్ఎస్ బిజెపి టిడిపి టిడిపి సిపిఎం పార్టీల నాయకులు పాల్గొన్నారు.డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో ప్రచురణ ,యిమ్స్ ఆబ్జెక్షన్స్ దాఖలు చేసే విధానం ఓటర్ల చేర్పు తొలగింపు సవరణలు వార్డు మార్పుల అంశాలపై చర్చించారు. మరణించిన ఓటర్లు డబుల్ ఓటర్లు తొలగింపు వార్డు పరిధిలో నివసించే ఓటర్లు మాత్రమే ఆయా వార్డులలో ఉండేలా చూడాలని అలాగే ఒక్కో పోలింగ్ స్టేషన్ కు గరిష్టంగా 800 మంది ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు తమ అభిప్రాయాలను ఎన్నికల అధికారులకు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఓటర్ల చేర్పు తొలగింపు సవరణలు రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారమే చేపడుతారని




స్పష్టం చేశారు.అభ్యంతరాలు అన్ని పరిశీలించి ఈ నెల 10 తేదీన తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల ప్రక్రియకు పూర్తిగా సహకారం అందిస్తామని తెలిపారు.సమావేశంలో తాహా సిల్దార్ రఘు,ఆర్ ఐ నవీన్ కుమార్ ఎన్నికల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న రిటైర్డ్ ఉద్యోగుల అరెస్ట్

ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలి

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

**కోదాడ టౌన్, జనవరి 05 (ప్రజా జ్యోతి):**



పెండింగ్‌లో ఉన్న డీఏలు, ఇతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ ఇచ్చిన ః అసెంబ్లీ ముట్టడిః పిలుపు మేరకు వెళ్తున్న విశ్రాంత ఉద్యోగులను అరెస్టు చేయడం బాధాకరమని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్‌కు వెళ్తున్న రిటైర్డ్ ఉద్యోగులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ఇందులో భాగంగా విశ్రాంత ఉద్యోగుల బకాయిల సాధన సమితి కోదాడ డివిజన్ అధ్యక్షుడు షేక్ బాలేమియాను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. తెల్లవారుజామున ఆయన నివాసం వద్ద అదుపులోకి తీసుకుని కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బొల్లు రాంబాబు వెంటనే పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. బలేమియా ఆరోగ్యం అంతంతమాత్రాంగానే ఉందని సిఐ శివ శంకర్ నాయక్ తో మాట్లాడి సొంత పూచి కత్తుతో బాలేమియా ను విడుదల చేయించారు. వయసు మళ్లిన వృద్ధులని కూడా చూడకుండా అరెస్టులు చేయడం అన్యాయమని మండిపడ్డారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# ఘనంగా ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కోదాడ టౌన్ ,జనవరి 5 ( ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని లియాఫి భవన్‌లో ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకకు బ్రాంచ్ మేనేజర్ ఎం. రమేష్ రెడ్డి, ఏబీఎం రాము ముఖ్య అతిథులుగా హాజరై క్యాలెండర్లను ఆవిష్కరించారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎల్ఐసి సంస్థ అభివృద్ధిలో ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ, సంస్థ ప్రతిష్టను మరింత పెంచాలని కోరారు. యూనియన్ అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఏజెంట్ల సంక్షమానికి తమ యూనియన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ జోన్ జాయింట్ సెక్రటరీ కొప్పోజు సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వట్టికూటి మల్లేష్, కోశాధికారి పసుపులేటి చిన వీరయ్య, నాయకులు బి.వి.ఎల్ కాంతారావు, కాడసాని రమణారెడ్డి, పోతుగంటి వెంకటాద్రి, మదిర వెంకటరెడ్డి, కాటేపల్లి సూర్యనారాయణ, తూమాటి సుబ్బారెడ్డి, విజయ శంకర్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ చైర్మన్ ప్రొఫెసర్ యం.ఎన్. రెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 05 (ప్రజాజ్యోతి)**



స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ యం.ఎన్. రెడ్డి మృతి సందర్భంగా సోమవారం భూదాన్ పోచంపల్లి మండలంలోని జలల్ పూర్ సంస్థ ప్రాంగణంలో సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ డాక్టర్ యం. కిషోర్ రెడ్డి, ప్రొఫెసర్ యం.ఎన్. రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ యం. కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, సంస్థ అభివృద్ధికి ప్రొఫెసర్ యం.ఎన్. రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. విద్యా, గ్రామీణాభివృద్ధి రంగాల్లో ఆయన చేసిన కృషి సంస్థకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ఈ సంతాప సభలో సంస్థ ఉద్యోగులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ప్రొఫెసర్ యం.ఎన్. రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# శర్బనాపురంలో పాలకవర్గ సమావేశం

## గ్రామ సర్పంచ్ నరసయ్య

**ఆలేరు జనవరి 5 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ మొగలగాని నరసయ్య ఆధ్వర్యంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య సమస్య లేకుండా



చేస్తానన్నారు. వీధిలైట్ల సమస్య లేకుండా చేస్తానన్నారు. నీటి సమస్య అసలు రాకుండా చూసుకుంటానన్నారు. గ్రామ అభివృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మౌనిక, పంచాయతీ కార్యదర్శి కనకరాజు, వార్డు సభ్యులు నవీన్ ,మధు, రాజు, వినోద, వెంకటేష్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా అన్నప్రాస కార్యక్రమం

**నార్కట్ పల్లి, జనవరి 5( ప్రజా జ్యోతి )**



: మండల కేంద్రంలోని చౌటబాయి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో సిబిఈ కార్యక్రమంలో భాగంగా ఘనంగా సోమవారం అంగన్వాడి సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచు జేరిపోతుల భారత్ గౌడ్, ఉపసర్పంచ్ శిరీష ప్రవీణ్, ఆధ్వర్యంలో అన్నప్రాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం సర్పంచ్ భరత్ అంగన్వాడీ టీచర్లను వీళ్లు చేసే కార్యక్రమాన్ని డిపార్ట్మెంట్ ఆక్టివిటీస్ గురించి అదే విధంగా అంగన్వాడి సెంటర్ కు సంబంధించిన మౌలిక సదుపాయాల గురించి మాట్లాడడం జరిగింది, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొనడం జరిగింది.

# జీవాలకు ఉచిత నట్టాల నివారణ మందుల పంపిణీ

**ఆలేరు జనవరి 5( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో1256 గొర్రెలకు,330 మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను మండల పశువైద్యాధికారి చైతన్య పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ నటల నివారణ మందుల ద్వారా జువాలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రావుల శంకర్, మల్లయ్య, బక్కయ్య, రామచంద్రం ,పర్వతాలు, శ్రీశైలం, రమేష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# హాకీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఆలేరు క్రీడాకారులు ఎంపిక

**ఆలేరు జనవరి 5( ప్రజా జ్యోతి)**



సరూర్నగర్ లో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్ 19 హాకీ రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించడం హర్షణీయం అని అందులో ఆలేరు నుండి క్రీడాకారులు మణికుమార్ స్వారి కుమార్ పార్థసారథి కార్తికేయ తనుష్ లకు అభినందనీయమని జిల్లా క్రీడల అధికారి ధనుంజయ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన కోచూ రావుల మురళిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఖేల్ ఇండియా ఆఖి అకాడమీ ఆలేరులో ఉండడం అక్కడి క్రీడాకారులకు అదృష్టమని పేర్కొన్నారు. వారికి జాతి స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించేల కృషి చేయాలని కోరారు .

# అధికారులకు ఘన సన్మానం: సర్పంచ్ చిట్టి శ్రీనివాస్



**నాంపల్లి,జనవరి,05(ప్రజాజ్యోతి):**

మండలంలోని రాందాస్ తండా గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన సందర్భంగా సర్పంచ్ మెగావత్ చిట్టి శ్రీనివాస్ నాయక్ సోమవారం మండల తహసీల్దార్ గూగులోత్ దేవాసింగ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు మరియు డిప్యూటీ తహసీల్దార్ వెంకన్న ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించినారు. ఈ సన్మాన కార్యక్రమంలో వార్డు సభ్యులు మెగావత్ భీముడు, ఎం. శ్రీను, వి.స్వప్న శ్రీను, ఎం.అశోక్, మాజీ సర్పంచ్ సపావత్ తావుర్య, ఎం.లాలు, మాజీ ఎంపీటీసీ భాష నాయక్ ఎం. శ్రీనివాస్, కృష్ణా, వి.రమేష్.వి. హనుమంతు ఎం. పరమేష్ రాయమల్ ,సందీప్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మీసాల కాశయ్య ఆశయ సాధన కోసం పనిచేయాలి

**పాలకవీడు, జనవరి 5(ప్రజా జ్యోతి):**



సోమవారం రోజు పాలకవీడు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మాజీ సర్పంచ్ మీసాల కాశయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాజీ సర్పంచ్ కాశయ్య నిరంతరం పేద ప్రజల సమస్యలపై పోరాడేవారని, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినారని ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.జూలకంటి రంగారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో, పారేపల్లి శేఖర్ రావు ఎంపీపీ గా ఉన్న సందర్భంలో మీసాల కాశయ్య సర్పంచిగా పనిచేశాడని, ఆ కాలంలో గ్రామంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలియజేశారు. అంతేకాకుండా పదవి ఉన్నా, లేకున్నా ఎర్రజెండా నీడన పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించారని తెలిపారు. అంతేకాకుండా దళిత బహుజన రైతు కూలీల సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి మీసాల కాశయ్య అని ఆయన కొనియాడారు. ఎర్రజెండా ద్వారానే పేద ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మిన గొప్ప వ్యక్తి అని ఆయన ఆశయ సాధన అంటే ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడడమే ఆయనకిచ్చిన ఘనమైన నివాళి అని పేర్కొన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎర్రజెండా పోరాట ఫలితంగా ఆనాడు యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం తీసుకువచ్చిందని, నేడు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిరుగారుస్తూ మన జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ జిరాంజీ అనే పేరు మీద ఒక స్కీం లాగా తీసుకువచ్చే విధంగా పార్లమెంట్లో బిల్లును ఆమోదించిందని ఇది వ్యవసాయ కూలీలకు తీవ్రమైనటువంటి నష్టాన్ని చేకూరుస్తుందని వెంటనే ఆ బిల్లును రద్దుచేసి యధావిధిగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.నిరంతరం వ్యవసాయ కూలీలు, రైతులు, యువజనలు,మహిళలు మీద వృత్తుల్లో పనిచేసే వారి సమస్యల కోసం వాటి పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పగడాల మల్లేష్, సిపిఎం మండల నాయకులు మాతంగి ఏసురత్నం, నన్నెపంగా రమేష్, పరంగి కృష్ణ, పాత కోటి వెంకటి, మాతంగి జాన్, దేవరకొండ దేవేందర్, సామిల్ కాశయ్య భార్య బిక్షమ్మ, కుమారుడు చంటి, కూతుర్లు, అల్లుళ్లు అభిమానులు పాల్గొన్నారు.

# ఒకే కుటుంబ ఓట్లు ఒకే వార్డులో ఉండాలి

**– రాజకీయ పార్టీల నాయకులు**



**భూదాన్ పోచంపల్లి, జనవరి 05 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీలో ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, సూచనలు స్వీకరించేందుకు సోమవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆయా వార్డులకు చెందిన ఓటర్లు అదే వార్డులో ఉండేలా, కుటుంబ సభ్యుల ఓట్లు ఒకే వార్డులో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ నిర్మల, సీనియర్ అసిస్టెంట్ రాజేష్‌తో పాటు రాజకీయ పార్టీల నాయకులు బాత్క లింగస్వామి, గునిగంటి మల్లేశం, కొండమడుగు భీమయ్య, డబ్బీకర్ సాహేష్, ఏలే శ్రీనివాస్, కొండమడుగు రాజు, గుండ్ల రమేష్, మిరియాల కృష్ణమూర్తి, మహేష్ ముదిరాజ్, రుద్ర చంద్ర ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనం మంజూరు చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం





ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్

**చిట్యాల జనవరి 05 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

: నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్ద కాపర్తి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం సొంత భవనాన్ని మంజూరు చేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ను కలిసి అద్దె భవనంలో కేంద్రాన్ని నిర్వహించడం వలన బాలింతలకు గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు వృద్ధులకు అనేకమంది ఇబ్బందులు పడుతున్నందు వలన వెంటనే సొంత భవనాన్ని మంజూరు చేసి త్వరగా పూర్తిచేయాలని సోమవారం నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ని కలిసి గ్రీవెన్స్ డే లో చేకూరి గణేష్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.

## గ్యాధపాక నాగరాజు జన్మదిన వేడుకలు

**ఆలేరు 0 5 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాధపాక నాగరాజు జన్మదిన వేడుకలు ఆలేరు పట్టణంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కృష్ణంరాజు, బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు ఐలి కృష్ణ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు



# కౌండిన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి సన్మానం

**చిట్యాల జనవరి 05 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

: చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలో కౌండిన్య యోజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో గౌడ కులస్తులను సోమవారం సన్మానించడం జరిగింది. సన్మాన గ్రహీతలు ఏపూరు గ్రామ సర్పంచ్ పాల మహేష్ గౌడ్ వార్డు సభ్యులు సురికి స్వప్న లింగస్వామి తో అంతటి జ్యోతి నరేష్ గౌడ్ పాలెం శ్రీకాంత్ గౌడ్ సన్మానించడం జరిగింది. అనంతరం యువజన సంఘం అధ్యక్షుడు గౌడ సంఘానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ముస్తాబ్ ధార్ బొంగు వెంకటేశం గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ పాలెం మల్లేష్ గౌడ్, యువజన సంఘం అధ్యక్షుడు సుర్వి లింగస్వామి గౌడ్, పాలెం అశోక్ గౌడ్, మునుకుంట్ల స్వామి గౌడ్, బొంగు శ్రీను గౌడ్, గణేష్ గౌడ్, గణేష్ గౌడ్, గోపగోని శ్రీనివాస్ గౌడ్, శంకర్ గౌడ్, పాలెం వెంకటేష్ గౌడ్, యాదయ్య గౌడ్, నరసింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# గ్రామపంచాయతీ కార్మికులపై ప్రజాప్రతినిధులు అధికారుల వేధింపులు ఆపాలి

వలిగొండ జనవరి 05(ప్రజాజ్యోతి ప్రతినిధి)



ఇటీవల జరిగిన పంచాయంతి ఎన్నికల్లో నూతనంగా గెలిచిన ప్రజాప్రతితులు, అధికారులు గతకొంత కాళంగా పనిచేస్తున్న పనిచేస్తున్న కార్మికులపై కక్ష సాధింపు చేయడం మానుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో జలంధర్ రెడ్డి కి వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో కొత్త పాలక వర్గాలు వచ్చిననెల రోజులు కూడా గడువక ముందే వారిపై వేదిశీపులు ప్రారంభించడం సరైంది కాదు అని అన్నారు.వారిపై వేధింపులు ఆపి వారి జీవనోపాధి గురించి ఆలోచించాలని ఆయన కోరారు.గ్రామ పంచాయతీ కార్మికులు సరిగ్గా పనిచేస్తనే సర్పంచ్లకు మంచి పేరు ఉంటుంది ఆయన కోరారు. గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ప్రభుత్వం వెంటనే విడుదల చేసి వారిపై రాజకీయ వేదింపులు ఆపాలని ప్రజా ప్రతిధులను, అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కొండే.నర్సింహా,ఉక్కుర్తి రాములు, అంజయ్య, తాళ్ల. సత్తయ్య,బోడ వెంకటేష్,స్వామి,లలిత,రేణుక, పావురాల శ్రీను,రామ్మూర్తి,శంకర్, శ్రీరాములు,యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాలమ్మ కుటుంబానికి బియ్యం అందజేత

నూతనకల్.. జనవరి 05 ప్రజాజ్యోతి:



మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాతంగి బాలమ్మ కుటుంబానికి ఐఎఫ్టియు పెయింటింగ్ యూనియన్ సభ్యులు ఆర్థిక సాహాయాన్ని అందించారు.. ఈ మేరకు సోమవారం బాధితుని కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు.. బాలమ్మ కుటుంబానికి అండగా ఉంటామని ఐఎఫ్టియు పెయింటింగ్ సభ్యులు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మాతంగి సతీష్, గంగాధర్ శ్రీనివాస్, యూనియన్ సభ్యులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రాళ్లు కొడుతూ దుర్భర జీవితం గడుపుతున్న తురక కాశ కార్మికులు

**తురక కాశ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**రాళ్లు కొడుతూ మరణిస్తే 10 లక్షల భీమా ఇవ్వాలి**

**నేతన్నలు, గౌడన్నలు లాగే ప్రత్యేక పెన్షన్ ఇవ్వాలి**

**ప్రత్యేక విద్యా ఉద్యోగాలు ఇవ్వాలి**

**శాసనమండలిలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్**

సంస్థాన్ నారాయణపురం,

జనవరి 05, (ప్రజాజ్యోతి) : స్వాతంత్రం సిద్ధించి 78 ఏళ్లు కావస్తున్న రాళ్లు కొడుతూ జీవిస్తున్న తురక కాశ కార్మికుల జీవితాలు దుర్భరంగానే ఉన్నాయని సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెల్లికేంటి సత్యం ఆవేదన వ్యక్తం చేశారు. శాసనమండలిలో సోమవారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ గుట్టలలో రాళ్లు కడీలు కొడుతూ జీవిస్తున్న త్వరగా కాషా కార్మికులు నేటికీ సమాజానికి దూరంగా జీవిస్తున్నారని తెలిపారు. దేశాభివృద్ధికి వారంతా శ్రమను ధారపోసి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షమ పథకాలు నేటికీ వారి దరి చేరడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తురక కాశ కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొన్ని గ్రామాలే కాశ కార్మికులు గా జీవిస్తున్నారన్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వము వీరి అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించలేదని వివరించారు. రాళ్లు కొడుతూ నిత్యం ప్రమాదాల బారినపడి అనేకమంది తమ జీవితాలను చాలిస్తున్నారని తెలిపారు. ప్రమాదంలో మరణించిన తురక కాశ కార్మికులకు 10 లక్షల చొప్పున ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు. విద్యా ఉద్యోగాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని, గీత నేత కార్మికుల లాగే పెన్షన్లను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరి పిల్లల కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు త్వరగా కార్మికుల కోసం ప్రత్యేక సంక్షమ పథకాలను అమలు చేసి అభివృద్ధికి దోహదం చేయాలని నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు.

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యానికి కృతజ్ఞతలు తెలిపిన**

**తురక కాష కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాబ్**

సిపిఐ నేత ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తురక కాశ కార్మికుల సమస్యలపై శాసనమండలిలో చర్చ పెట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినందుకు తురక కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాబ్ కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు తమ సమస్యలపై చట్టసభలలో ఎవరు చర్చించలేదని బడేసాబ్ అన్నారు. త్వరగా కాషా కార్మికుల జీవితాలను రాష్ట్ర అభివృద్ధి కోసమే ఫణంగా పెట్టి పని చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాలని బడే సాబ్ కోరారు.



# పారిశుద్ధ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి.. సర్పంచ్ మల్లికార్జున్



నూతనకల్.. జనవరి 05 ప్రజాజ్యోతి:

పారిశుద్ధ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామీణ ఆరోగ్య పారిశుధ్య పోషక ఆహార దినోత్సవం సందర్భంగా ప్రతి నెల మొదటి సోమవారం నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. గ్రామంలో పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు నిర్వహించాలని, గర్భిణి స్త్రీలకు అందించే పోషకాహారంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. వీధి కుక్కల దాడిలో గాయపడిన వారికి టీకాలను అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందిని కోరారు. సర్పంచ్ సమక్షంలో నూతన కమిటీ సభ్యులు అందరూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములై గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలపాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగంసరితసుధీర్ రెడ్డి, వార్డు సభ్యులు డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి, సూపర్వైజర్ చిన్ని, ఏఎన్ఎంలు జ్యోతి, పుష్ప, నగేష్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

వలిగొండ జనవరి 05(ప్రజాజ్యోతి ప్రతినిధి)

మండలశీలోని రెడ్ల రేపాకకు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సోమవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చశీ అందజేసి షాలువాతో సన్మానించారు. అనంతరం ఇటీవల నూతనశీగా ఉపసర్పంచ్ గా గెలిచిన కోమల్ల కుమార్ స్వంత నిధులతో తయారు చేయించిన బి ఆర్ ఎస్ పార్టీ నూతన క్యాలండర్ లను ఆయన చేతులమీదుగా ఆవిష్కరించి శు



భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందూరు విద్యాసంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి,నాయకులు దేశబోయిన సూర్యనారాయణ యాదవ్,ఉప సర్పంచ్ కోమల్ల కుమార్,జువ్వగాని సుమన్ గౌడ్, దేశబోయిన గణేష్,జువ్వగాని మధు కుమార్,బందారపు ఆంజనేయులు,దుర్గయ్య,చిట్ట బోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు నగదు రహిత వైద్యసేవలు అందించాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 05(ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా సర్వసభ్య సమావేశంను, ఆ సంఘ సూర్యాపేట మండల యూనిట్ నూతన కమిటీ ఎన్నికను సోమవారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం రోడ్డులో గల హెూటల్ జయ భాస్కర ఇన్ లో నిర్వహించారు.ఆ సంఘ సూర్యాపేట మండల యూనిట్ నూతన అధ్యక్షులుగా సుదగాని నాగేశ్వరరావు,ప్రధాన కార్యదర్శిగా యాదగిరి,కోశాధికారిగా సుధాకర్,అసోసియేషన్ అధ్యక్షులుగా వెంకన్న,గౌరవ అధ్యక్షులుగా దేవిరెడ్డి రవీందర్ రెడ్డిని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షులు రాంబాబు,ప్రధాన కార్యదర్శి దండ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లకు నగదు రహిత వైద్య సదుపాయం కల్పించాలన్నారు.పెండింగ్ లో ఉన్న డిఏలను వెంటనే చెల్లించాలన్నారు.పిఆర్సీని ప్రకటించాలని కోరారు.మార్చి 2024 తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులకు అన్ని రిటైర్డ్ బెనిఫిట్స్ చెల్లించాలని పేర్కొన్నారు.పెన్షనర్లు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ



ఎన్నికల అధికారులుగా కలీల్ అహ్మద్,రఘువీర ప్రసాద్,విద్యాసాగర్ రావు వ్యవహరించారు.ఈ సమావేశంలో సంఘ జిల్లా కోశాధికారి హమీద్ ఖాన్, ఉపాధ్యక్షురాలు ఆర్.నిర్మల,ప్రచార కార్యదర్శి గాలి శ్రీనివాస్,ఆత్మకూర్(ఎస్)మండల కార్యదర్శి ఎస్ _.అబ్దుల్లా, తుంగతుర్తి మండల కార్యదర్శి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి. సర్వోత్తమ్ రెడ్డి

**నాగారం జనవరి 5 ప్రజా జ్యోతి.**

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం



నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడలను ప్రారంభించి మాట్లాడుతూ యువత క్రీడలతో స్నేహభావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. క్రీడల్లో ద్వారా గ్రామీణ యువత లోని ప్రతిభ ను వెలికి తీయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నరసయ్య మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య పంది శ్రీను సర్పంచులు కమటం సునిత శ్రీను బుక్క శ్రీనివాస్ ఆకుల బుచ్చిబాబు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వలి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తోటి వారి ఆకలి తీర్చడంలో ముందున్న లయన్స్ క్లబ్

**మునుగోడు, జనవరి,01,( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మధ్యాహ్న భోజనం

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం కార్యక్రమంనిర్వహించారు ఈ కార్యక్రమంలో



లయన్స్ క్లబ్ అధ్యక్షులు నారబోయిన రవి మాట్లాడుతూ లయన్ క్లబ్ ఎన్నో సేవ కార్యక్రమాలు చేశామని స్కూల్ పిల్లలకి ఉచిత సైకిలు క్లాస్ రూమ్ లో డిస్క్ బెంచీలు కంప్యూటర్స్ ఇలా మరెన్నో సేవా



కార్యక్రమాలు ముందుండి నడిపిస్తున్నామని అదే భాగంగా ఈరోజు గవర్నమెంట్ హాస్పిటల్ లో గర్భ స్త్రీలకు వికలాంగులకు సహాయకులకు మంచి పోషక ఆహారం తీసుకోవాల్సిందిగా ఇలాంటి అన్నదాన కార్యక్రమంలో నిరంతరం కొనసాగుతాయని ప్రతి ఒక్కరూ ఆకలి తో బాధ పడకుండా ఇలాంటి కార్యక్రమాలు రానున్న రోజులలో నిర్వహిస్తామని మాట్లాడారు ఈరోజు ఈ కార్యక్రమంలో ఈరోజు ఈ కార్యక్రమంలో ముఖ్యంగా డాక్టర్ నర్మద మేడం డాక్టర్ మాధురి వారి బృందం ఎంతో సహకరించాలని వారికి వారి బృందానికి ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నల్గొండ గవర్నర్ లయన్ మదన్ మోహన్ రేపాల హాజరు కాగా లయన్ క్లబ్ అధ్యక్షులు, నరబోయిన రవి, ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, నరబోయిన, సుధాకర్,, మిరియాల శ్రీనివాస్, ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు, భిక్షమ చారి , మరియులైన్స్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# హెల్మెంట్ ధరించి ప్రాణాలను కాపాడుకోండి . ఎస్ ఐ

**నాగారం జనవరి 5 ప్రజా జ్యోతి.**



వాహనదారులు ప్రయాణ సమయంలో హెల్మెంట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని నాగారం ఎస్ ఐ చిరంజీవి అన్నారు. సోమవారం రోడ్ భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని జనగాం సూర్యాపేట ప్రధాన రహదారి పై వాహన దారులకు హెల్మెంట్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.హెల్మెంట్ లేకుండా ప్రయాణం చేసి ప్రాణాలు కోల్పోతే కుటుంబాలు రోడ్డు న పడతాయని అన్నారు. తాగి వాహనాలు నడపవద్దని అని హెచ్చరించారు. తాగి వాహనాలు నడిపితే కేసు నమోదు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మందుల వెంకటయ్య కానిస్టేబుల్ శ్రీకాంత్ నరసింహ యువరాజ్ వాహన దారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్

**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 05, (ప్రజాజ్యోతి) : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మ గూడెం గ్రామంలో అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన దండు పుల్లారెడ్డి కి సోమవారం 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ సర్పంచ్ తోటకూరి శంకర్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ఆపదలో ఉన్న అనారోగ్యానికి గురైన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రావుల ప్రశాంత్, వార్డు సభ్యులు అలుగుబెల్లి సుధాకర్ రెడ్డి, బొడ్డు అలివేలు మల్లేష్, నాయకులు జక్కల విక్రం, నల్లవెల్లి ముత్యాలు ,వరికుప్పల ఇద్దయ్య, మారగోని నాగరాజు, పాశం శంకర్ రెడ్డి, నన్నూరు జగన్ రెడ్డి, చిలువేరు శివ, లక్ష్మయ్య, అంజయ్య, జంగయ్య, రాములు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఇసుక పాలసీలో స్థానికులకు అవకాశం కల్పించాలి.

నాగారం జనవరి 5 ప్రజా జ్యోతి.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మన ఇసుక మన పాలసీ లో స్థానిక ట్రాక్టర్లకు అవకాశం దక్కడం లేదు అని నాగారం మండల పరిధిలోని పేర బోయిన గూడెం గ్రామ ప్రజలు సోమవారం ఇసుక రిచ్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ప్రాంతం లోని ఇసుక రిచ్ లో సూర్యాపేట జాజిరెడ్డి గూడెం ట్రాక్టర్ లకు అనుమతి ఇచ్చి స్థానిక ట్రాక్టర్ లకు ఎందుకు అనుమతి ఇవ్వడం లేదు అని అన్నారు. తహసిల్దార్ డిప్యూటీ తహసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు సూర్యాపేట కు చెందిన ట్రాక్టర్ యజమానులతో బేరసారాలు కుదుర్చుకొని మాకు అన్యాయం చేస్తున్నారని బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. గత ఆరు నెలలుగా రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పట్టించుకోకపోవడం లో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. లేని పక్షం లో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రతపై విద్యార్థుల నినాదం




**భూదాన్ పోచంపల్లి, జనవరి 05 (ప్రజాజ్యోతి)**

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించేందుకు సోమవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు రోడ్ షో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్, సీట్ బెల్టు వినియోగం, జీబ్రా క్రాసింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని సూచించారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ ప్రమాదకరమని నినదించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎడ్ల తిరుమలరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భత్యం చెల్లించాలంటూ సబ్ కలెక్టర్‌కు అంగన్వాడీల వినతి

**మిర్యాలగూడ,జనవరి05,( ప్రజాజ్యోతి ):**

గ్రామపంచాయతీఎన్నికల విధులు నిర్వహించామని భత్యం చెల్లించాలని కోరుతూ బూత్ లెవెల్ ఆఫీసర్లయిన అంగన్వాడీ టీచర్లుమిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కు సోమవారం వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా డిసెంబర్ 12 నుండి 14 వరకు ఆయా గ్రామాల్లో పోల్చిట్టీలు పంపిణి,



ఎన్నికల తదితర విధులు నిర్వహించామనివారన్నారు. 2024లో కుల గణన సర్వే నిర్వహించామని వాటికీ పారితోషికం ఇవ్వలేదని వారన్నారు. చేసిన విధులకు వెంటనే భత్యం ఇప్పించేలా అధికా రులను ఆదేశించాలని స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ నుకోరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, కార్యవర్గ సభ్యురాలు ఇంద్రపల్లి సైదమ్మ,టీచర్లు నాగమణి, రాణి, ప్రమీల, పద్మ పాల్గొన్నారు.




# తెలంగాణ ఉద్యమకారుల మహాసభను జయప్రదం చేయాలి

### తెలంగాణ ఉద్యమకారుల సంక్షమ బోర్డును ఏర్పాటు చేయాలి

### తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షలు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 05(ప్రజాజ్యోతి):తెలంగాణ ఉద్యమకారుల సంక్షమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షలు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్లేపు చంద్రన్న ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షమ సంఘం రాష్ట్ర అధ్యక్షలు, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా ఇన్చార్జ్ పిడమర్తి లింగన్న అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులను జారీ చేయాలన్నారు. 250 గజాల ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇండ్లను ఉద్యమకారులకు నిర్మించి ఇవ్వడంతోపాటు నెలకు 30వేల గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో అమరులైన 1200 మంది అమరుల కుటుంబాలకు 10 లక్షల నగదు, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. తొలి దశ అమరుల కుటుంబాలకు సైతం ఆర్థిక, ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.తెలంగాణ ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలన్నారు.అమరవీరుల స్ఫూర్తి వనంను వంద ఎకరాల్లో ఏర్పాటు చేయడంతోపాటు సెక్రటేరియట్ ముందున్న అమర జ్యోతి మ్యూజియంను అధికారికంగా ప్రారంభించి సందర్శకులకు అనుమతి ఇవ్వాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఉద్యమ అమరులకు స్మారక భవనం నిర్మించాలని పేర్కొన్నారు.ఉద్యమకారుల అమరుల కుటుంబాలకు బీమా సౌకర్యం, హెల్త్ కార్డులు, ఈఎస్ఐ సౌకర్యం, ఉచిత బస్ పాస్ అందజేయాలన్నారు. ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వ పథకాలతో పాటు విద్య,ఉద్యోగ,రాజకీయాలలో మొదటి ప్రాధాన్యత ఇస్తూ రెండు శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.ఉద్యమ సమయంలో నష్టపోయిన ఉద్యమకారులకు 50 శాతం సబ్సిడీతో కోటి రూపాయల రుణాలు ప్రభుత్వమే నేరుగా అందించాలన్నారు.తెలంగాణ అమరవీరుల చరిత్రను, తెలంగాణ విద్యార్థి ఉద్యమ చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు.ఈ మహాసభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జేఏసీ రాష్ట్ర



ఉపాధ్యక్షులు దుండిగల అంజన్న, ఓగిరాల సుజ్జి, జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి, సిపిఐ నాయకులు దంతాల రాంబాబు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్, టీజెఎస్ నాయకులు నారబోయిన కిరణ్,బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ భద్రబోయిన సైదులు, రైతాంగ సమితి నాయకులు నల్లేడ మాధవరెడ్డి, బహుజన మహాసభ నాయకులు నారబోయిన వెంకట యాదవ్,

దళిత సేవా సమితి అధ్యక్షులు ఇటికల ఆంజనేయులు, జేఏసీ నాయకులు మేడబోయిన గంగయ్య యాదవ్,మట్టా రాజన్న, దయాకర్,చామకూరి నరసన్న,నావెల్లె ఉపేందర్,యూసఫ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు లిస్ట్ పై అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం..!

### వార్డు సరిహద్దులను పరిగణలోకి తీసుకొని ఓటర్లను సర్దుబాటు చేస్తాం

### - కమీషనర్ జి. శ్రీనివాస్

**మిర్యాలగూడ,జనవరి05,( ప్రజాజ్యోతి )**

:ఓటర్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే స్వీకరించి ఎన్నికల కమిషన్ సూచనలమేరకు సవరించడంజరుగుతుందని మునిసిపల్ కమిషనర్ ఘనవేణి శ్రీనివాస్ తెలిపారు.సోమవారం మున్సిపల్ ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాపై వివిధరాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆయా పార్టీల నాయకులు ముసాయిదా జాబితాలో ఉన్న వివిధ సమస్యలను అధికారుల దృష్టికితీసుకు వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం వరకు 108 అభ్యంతరాలువచ్చాయని. వాటిని రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలమేరకు సవరిస్తామన్నారు.20 సమస్యలుపరిష్కరించడం జరిగిందన్నారు.జీవో 367 ప్రకారం వార్డుల సరి హద్దులను పరిగణంలోకి తీసుకొని ఓటర్లను ఆయా వార్డులలో సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన మాస్టర్ డేటా ప్రకారం ముసాయిదా ప్రకటించడం జరిగిందన్నారు.ఓటర్లు అపోహలను నమ్మవద్దని సూచించారు.రెవిన్యూ, మున్సిపల్ సిబ్బందితో ఒక కమిటీని ఏర్పాటు చేసి ఫిర్యాదులను సమగ్రంగాపరిశీలించేందుకు చర్యలు చేపడతామన్నారు.అక్టోబర్ 10, 2025 అనంతరం ఎన్ని కల సంఘం నిర్దేశించిన ప్రకారం కొత్త ఓటర్లను చేర్చుకునే అవకాశం లేదన్నారు.48 వార్డుల్లో 144 పోలింగ్ బూతులు ఉన్నాయని. 800 మంది ఓటర్లు ఒక బూతు ఉండే లా చూస్తామన్నారు. ముఖ్యంగా 39 వార్డు, ఓట్లు 24 వార్డులో వచ్చా యని దరఖాస్తులు వచ్చాయన్నారు.వాటిని పరిశీ లించి మార్పులు చేపడ తామన్నారు.ఈ సమా వేశంలో మేనేజర్, రెవెన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి.టిపిఎస్ అంజయ్య,ఎఎస్ఐ సయ్యద్ గఫ్ఫార్, మాస్టర్ ట్రైనర్స్ బాలునాయక్, గుడిపాట కోటయ్య, శంకర్, మెప్మా టిఎంసి బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.



# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి లకు న్యూ ఇయర్ విషెస్



మిర్యాలగూడ,జనవరి 05,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణ కోర్టు సముదాయంలోని ఐదవ అదనపు జిల్లా జడ్జి వి.చంద్రశేఖర రావు, సీనియర్ సివిల్ జడ్జ్ ప్రమీల జైన్ లకు సోమవారంమిర్యాలగూడ బార్ అసోసియేషన్ సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ అలుగుబెల్లి భూపతిరెడ్డి, కోశాధికారి గొడ్డటి సాయికుమార్ యాదవ్, కొంక వెంకన్న, స్వరాజ్యం, ధూపాటి మట్టయ్య, రాయారపు భాస్కర్, ఉమాశంకర్,బాలునాయక్ న్యాయవాదులు ఉన్నారు.

## స్వామి వివేకానంద సేవా సమితి నూతన కమిటీ ఎన్నిక



గుండాల, జనవరి 05 (ప్రజా జ్యోతి): గుండాల మండలం రామారం గ్రామంలో స్వామి వివేకానంద సేవా సమితి నూతన కమిటీ ఎన్నికలు సోమవారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సమితి నూతన అధ్యక్షునిగా ఈరసరపు మహేష్ గౌడ్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అధ్యక్షునిగా నియమించిన స్వామి వివేకానంద సేవా సమితి వ్యవస్థాపకులు పిట్టల నరేష్ ముదిరాజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన మాజీ అధ్యక్షుడు కన్నెబోయిన యాదగిరి, కమిటీ సలహాదారులు ఎలగందుల శ్రీధర్ ప్రజాపతి, మదూరి నరేష్ రెడ్డి, కనగంటి రుద్రేశ్, కనగంటి సందీప్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.రాబోయే రోజుల్లో స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా గ్రామ పెద్దలు, ముఖ్యంగా యువకులను అందరిని కలుపుకొని ప్రజాహిత స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

## మంచి క్రీడాకారులుగా ఎదగాలి

సంస్థాన్ నారాయణపురం, జనవరి 05, (ప్రజాజ్యోతి) : గ్రామ యువకులు మంచి క్రీడాకారులుగా ఎదగాలని సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామ ఉప సర్పంచ్ బండమీది కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం గ్రామంలోని స్వాగ్ యూత్ క్రీడాకారులకు క్రికెట్ కిట్లు జెర్సీలు అందజేశారు. మంచి క్రీడాకారులుగా ఎదిగి గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని వారందరికీ గ్రామం వెన్నుదన్నుగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బండమీది రాజు, గంజి సునీల్, జోకు శంకర్, పిట్ట సుధాకర్, బండమీది రాఘవేందర్, గండూరి అంబర్నాథ్, క్రీడాకారులు గ్రామయు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్

హుజూర్ నగర్ జనవరి 05 (ప్రజా జ్యోతి)




రోడ్లపై ప్రయాణం చేస్తున్న ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ కోరారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఆమె న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులతో కలిసి కోర్టు నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కోర్టు ప్రాంగణంలో సభికులను ఉద్దేశించి మాట్లాడారు మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించి వాహనాల నడపడం చట్ట విరుద్ధమన్నారు. రోడ్ల పక్కన ఏర్పాటు చేసిన భద్రత సూచికలను తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనాలు నడుపుతున్నప్పుడు సెల్ ఫోన్ లో మాట్లాడటం నేరమన్నారు. రోడ్డు నియమాలను ఉల్లంఘించిన వారు మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం శిక్షకు అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నాగేష్ రాథోడ్, ఎంఎస్ రాఘవరావు, కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాసరావు, పసుపులేటి వీరు, సైదా హుస్సేన్, నారాయణరెడ్డి, నాగపాష, అడవి రాముడు, రామారావు, స్థానిక ఎస్ ఐ మోహన్ బాబు, కోర్టు సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై నిర్లక్ష్యం తగదు.. ఎస్సై వి.మహేశ్వర్



చివ్వెంల జనవరి 05(ప్రజా జ్యోతి):చివ్వెంల మండలం ఐలాపురం గ్రామం ఖమ్మం వెళ్లే జాతీయ రహదారి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం జాతీయ రోడ్డు భద్రత మహాసయోత్సవాల్లో భాగంగా రోడ్డు సేఫ్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు.పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై వి.మహేశ్వర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అధిక వేగం,మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు.వాహనాలు నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగించడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు.పాదచారులు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చివ్వెంల మండల పోలీస్ స్టేషన్ కానిస్టేబుళ్లు,హోంగార్డులు, గ్రామస్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల దయనందన జీవితంలో క్యాలెండర్ ముఖ్య భూమిక పోషిస్తుంది

ఎస్.టి.యు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంఈఓ సైదా నాయక్

హుజూర్ నగర్ జనవరి 05 (ప్రజా జ్యోతి)




ఎస్టీయు 2026 నూతన క్యాలెండర్ ను హుజూర్ నగర్ ఎంఈఓ సైదా నాయక్ సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల దయనందన జీవితంలో క్యాలెండర్ ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు.మనం ఏ పని చేయాలన్నా క్యాలెండర్ లో ఉన్న తేదీలను అనుసరిస్తామని, దానికి అనుగుణంగా మన కార్యాచరణ రూపొందించుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పాలూరి అంజయ్య,రాష్ట్ర కార్యదర్శి అత్తి వెంకటేశ్వర్లు,ఎస్టియు నాయకులు ఆర్ శ్రీనివాసరావు,మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నరసింహారావు,మండల ఆర్థిక కార్యదర్శి జక్కుల జయరాం, రిటైర్డ్ ఉపాధ్యాయులు అంకతి అప్పయ్య, బొల్లం వెంకటేశ్వర్లు, మైసయ్య,రాంబాబు, నాగ మోహన్ రావు నెహ్రూ నాయక్ పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

–హుజూర్ నగర్ ఎస్.ఐ బండి మోహన్ బాబు

హుజూర్ నగర్ జనవరి 05 (ప్రజా జ్యోతి)

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హుజూర్ నగర్ ఎస్.ఐ బండి మోహన్ బాబు అన్నారు. హుజూర్ నగర్ మున్సిపాలిటీకి త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఎస్.ఐ బండి మోహన్ మున్సిపల్ సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో హుజూర్ నగర్ పురపాలక సంఘ పరిధిలో గల 28 వార్డులలోని పోలింగ్ కేంద్రాలు,వాటిలో గల వసతులను పరిశీలించామన్నారు.అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం

**గ్రూపులుగా వద్దు ఐక్యంగా పనిచేద్దాం**

**రాష్ట్ర ఓబీసీ వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 05(ప్రజాజ్యోతి):సూర్యాపేట కాంగ్రెస్ పార్టీలో గ్రూపులుగా వద్దని ఐక్యంగా కలిసి పనిచేద్దామని మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని పిసిసి ఓబిసి విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1983 వ సంవత్సరం నుంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పార్టీ కోసం ఎంతో కష్టపడ్డామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి కొత్తగా వచ్చిన కార్యకర్తలు సీనియర్లను అగౌరపరిచి మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్ష నటరాజన్, పిసిసి అధ్యక్షులు,తెలంగాణ శాసనమండలి సభ్యుడు మహేష్ కుమార్ గౌడ్ లు పార్టీలో ఐదు నుంచి ఆరు సంవత్సరాలు కష్టపడ్డ వాళ్లకే టిట్టు ఇవ్వాలని, ఇప్పుడు కొత్తగా వచ్చిన వాళ్లకు టిట్ ఎలా ఇస్తారు అని అన్నారని తెలిపారు. సూర్యాపేట మున్సిపాలిటీ కౌన్సిలర్ల అభ్యర్థుల కోసం ఒక కమిటీ వేయాలని, ఆశావాహులందరూ కమిటీ అభ్యర్థులను ఎన్నిక చేయాలి కానీ నేనే రాజు, నేనే మంత్రి అదే విధంగా స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఎన్ఎస్ ఐ ఫౌండర్ లేకపోతే కాంగ్రెస్ పార్టీ లేదు అని అన్నారు. ప్రస్తుతం భజన చేస్తున్న నాయకులు ఏనాడు కాంగ్రెస్ పార్టీలో కనిపించలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో సమానత్వం ఉండాలని అన్నారు. గతంలో టిడిపి, బిఆర్ఎస్ లో ఉన్న వాళ్లే ఇందిరమ్మ కమిటీ సభ్యులు గా కూడా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా ఉంటే పార్టీ ముందుకు వెళుతుందని అన్నారు. సీనియర్ నాయకులను విస్మరిస్తే కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు పూర్తి అన్యాయం జరుగుతుందని అన్నారు. గతంలో యాదవులు లేని మంత్రిమండలి లేదు అని ఇప్పుడు ఒక్క యాదవు కు కూడా మంత్రి పదవి ఇవ్వలేదని చెప్పారుఅబశ్రీశ్రీ. నేను బీసీని నాకు కాంగ్రెస్ టిట్ ఇవ్వండి అనే వాళ్లని కాకుండా 40 సంవత్సరాల నుండి పార్టీలో పని చేసిన బీసీ వాళ్లకు మాత్రమే కాంగ్రెస్ టిట్ ఇవ్వాలని అన్నారు. సూర్యాపేట జిల్లాకు సంబంధించిన అన్ని పదవులు ఓసీలకు పోతే బీసీలకు ఒక్క పదవి రాలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పిసిసి జనరల్ సెక్రటరీ రవిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యేలు వేదాస్ వెంకయ్య, దోసపాటి గోపాల్, మాచి మార్కెట్ చైర్మన్లు నేను, తూముల భుజంగరావు ఇలా చాలామంది ఉన్నారని అందరం కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేద్దాం అని అన్నారు. మా పంతమే నెగ్గాలి మేము చెప్పిందే వినాలి అనే విధంగా చేస్తే మన కార్యకర్తలే మనకు సరైన బుద్ధి చెప్తారని అన్నారు. నాకు వ్యక్తిగతంగా ఎవరితోని విభేదాలు లేవు అని నేను ఎవరితో అయినా కలిసి పని చేస్తానని పేర్కొన్నారు. సూర్యాపేట పట్టణంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి మమ్మల్ని పిలవపోవడానికి కారణం ఏమిటి అని ఆయన అన్నారు. 40 ఏళ్ళు గా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



# ఉపాధ్యాయ వృత్తి నుండి ఉద్యమ పార్టీలో చేరిక

## బి ఆర్ ఎస్ లో చేరిన దైద సత్యం

**మిర్యాలగూడ, జనవరి 05,( ప్రజాజ్యోతి ):**

ఏమ్మార్పిఎస్ జాతీయ నాయకుడు,రిటైర్డ్ ప్రభుత్వ టీచర్ దైద సత్యం తన అనుచరులు 500 మందితో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహ రెడ్డి,బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్ధార్థల సమక్షంలో సోమవారం బి ఆర్ ఎస్ పార్టీలోకి చేరారు. పట్టణంలోని రెడ్డి కాలనీలో ఉన్న పార్టీ కార్యాలయంలో 34 ,35




వ వార్డుల ఇంచార్జ్ లు కోల రామస్వామి, దైద వెంకటేష్, డీవీపీ సుబ్బా రావు ల అధ్వర్యంలో పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండున్నర కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర పరిపాలనఅగమ్యగోచరంగా తయారైందన్నారు. ఏ ఒక్క హామీని నెరవే ర్చకుండా కాలయాపన చేస్తూ, నిత్యం అబద్దాలు చెప్పుకుంటూతిరుగుత ున్నారన్నారు. మిర్యాల గూడలో అధికార పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమైనాయని జనం ఎక్కడిక్కడ తిరగబడే పరిస్థితి వచ్చిందన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలలో ఓటు రూపం లో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలు రోడ్డుప్రమాదాలలో పదుల సంఖ్యలో ప్రతి సంవత్సరంమరణిస్తున్నారని మొసలి కన్నీరు కారుస్తూ పై ఓవర్ వంతెనలు కడుతామని శంకుస్థాపనలు చేసి నేటికి సంవత్సరం దాటిందని, వాటి పరిస్థితి ఇంత వరకు అతి గతి లేదని ఏద్దేవా చేశారు. గెలిచినా దగ్గరి నుంచి కాంగ్రెసొళ్ళు మిర్యాలగూడ లో తట్టెడు మట్టి అయిన పోశారా అని ప్రశ్నిస్తూ,దానికి వారే



ఆత్మవిమర్శ చేసుకోవాల న్నారు. గతబి ఆర్ ఎస్ ప్రభుత్వం లో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హయంలో కేవలం మున్సిపాలిటికే 76 కోట్లు టెండర్ అయ్యి పనులు చేయడానికి సిద్ధంగా ఉండగా, ఎక్కడ తమకు మంచిపేరు వస్తుందో అని ఆపనులన్నీ రద్దు చేయించడం జరిగిం దన్నారు. మరల మిర్యాల గూడ కూ అంత మొత్తం లో బడ్జెట్ తీసుకొచ్చే దమ్ము కాంగ్రెస్ వారికి ఉందా అని నిలదీశారు. ఇకనైనా మిర్యాలగూడ అభివృద్ధి కోసం పని చేయక పోతే మున్సి పాలిటి ఎన్నికల్లో ప్రజల గుణపాఠం చెబుతార న్నారు. ఈ కార్యక్రమం లో ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి,పెద్ది శ్రీనివాస్ గౌడ్, లింగంపల్లి చీరంజీవి, మొండికత్తి లింగన్న, నల్లగంతులనాగభూషణం,దోనేటి సైదులు, భాస్కర్ పార్టిలో చేరిన వారు షేక్ గౌస్, నందిపాటినరేష్,దైద శ్రీకాంత్,దైదసంపత్,బొంగరాల నాగయ్య,దైద వెంకటేష్,దైద రవి కిషోర్, దైద శరత్ కుమార్, ఉబ్బపల్లి శంకర్ ,దైద విజయకుమారి,బలుగూరి తిరుపతమ్మ, రేవూరి జ్యోతి,దైద సరోజ తదితరులు ఉన్నారు.

# ఈనెల 18న ఖమ్మంలో జరిగే ..సిపిఐ శత వసంతాల సభను జయప్రదం చేయాలి

సంస్థాన్ నారాయణపురం, జనవరి 05, (ప్రజాజ్యోతి) : ఈనెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ 100 సంవత్సరాల విజయోత్సవ సభను జయప్రదం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం మండల సిపిఐ కౌన్సిల్ సమావేశం జరిగింది. 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్ లో సిపిఐ పార్టీ ఏర్పడిందన్నారు. నాటి నుంచి నేటి వరకు దేశవ్యాప్తంగా పేద ప్రజల పక్షన సిపిఐ పార్టీ అనేక పోరాటాలు చేసి నిలిచిందన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎన్నో త్యాగాలు విజయం సాధించింది అన్నారు. లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేసిన ఘన చరిత్ర సిపిఐకే దక్కుతుందన్నారు. పేద ప్రజల కోసం కార్మికుల చట్టం, ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం వంటి ముఖ్యమైన చట్టాలు తేవడంలో సిపిఐ పార్టీ ముందున్నన్నారు. ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి గెలిచిన సిపిఐ పార్టీ 100 సంవత్సరాల బహిరంగ సభను జయప్రదం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని కోరారు. సమావేశంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే. శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు సుర్వి నరసింహ, వీరమల్ల యాదయ్య, మహ్మదాబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య, కోతలాపురం సర్పంచ్ కురిమిద్దె వినోద, నారాయణపురం ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, నాయకులు పందుల యాదగిరి, గుండు నరసింహ, బైకని రాజు, కొప్పు సుధాకర్, దుబ్బాక కిషన్, కరెంటు మోత్య తదితరులు పాల్గొన్నారు.



# అంధుల అక్షర శిల్పి లూయిస్ బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు**

సూర్యాపేట కలెక్టరేట్,జనవరి 05(ప్రజాజ్యోతి):లూయిస్ బ్రెయిలీ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా ,శిశు ,దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ జయంతి కార్యక్రమానికి అదనపు కలెక్టర్.సీతరామరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బ్రెయిలీ లిపిని కనిపెట్టిన లూయిస్ బ్రెయిలీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జనవరి 4న ఃఃప్రపంచ బ్రెయిలీ దినోత్సవంః జరుపుకుంటారు. బ్రెయిలీ లిపి ఆవిష్కరణ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంధులు మెరుగైన జీవితాన్ని గడుపుతున్నారని, బ్రెయిలీ లిపి పేరుతో ప్రింటింగ్, రైటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేసిన బ్రెయిలీ లిపిని నేడు అంధులు రాయడానికి, చదవడానికి




విస్తృతంగాఉపయోగిస్తున్నారని .లూయిస్ బ్రెయిలీ చిన్నతనములో పడిన ఇబ్బంది కారణం గా బ్రెయిలీ లిపిని కనిపెట్టినారని, అంధులు అన్ని రంగాల్లో రాణిచాలని అన్నారు. నేటి ప్రస్తుత సమాజంలో భవిష్యత్ తరాల గురించి ఆలోచిస్తూ 175 ఏళ్ళ క్రితమే అంధ సమాజం కోసం లూయిస్ బ్రెయిలీ ముందు చూపుతో అలోచించి వారి జీవితాలలో వెలుగులు నింపారని అన్నారు తదుపరి అదనపు కలెక్టర్ అంధులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ అశోక్ ,డి.ఐ.ఈ.ఓ భాను నాయక్,డి.టి.డి.ఓ శంకర్, ఈ.డి యస్.సి కార్పోరేషన్ శ్రీనివాస్ నాయక్, డి.యస్.డి.ఓ దయానంద రాణి, డి.బి.సి వెల్ఫేర్ ఆఫీసర్ టి.నర్సింహులు, జిల్లాలోని అంధులు మరియు అంధుల సంఘాల ప్రతినిధులు,శ్రీనివాస్ ,సిహెచ్ సోమయ్య , రవీందర్ , వెంకటయ్య , ప్రభుత్వ అంధ దివ్యాంగ ఉఫాద్యాయులు, ఉద్యోగులు,కార్యాలయ సిబ్బంది పాల్గొనారు.

# తప్పిన ప్రమాదం

**పైపులైన్ కోసం గుంత తీయడంతో లారీ బోల్తా**

**ఎలాంటి ప్రాణహాని జరగలేదు**

**ఆలేరు జనవరి 5 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ఇక్కుర్తి గ్రామ శివారులో కొప్యగుట్ట దగ్గర రైతులు వ్యవసాయం కోసం రోడ్డు పక్కన పైపులైన్ గుంతలు తీయడంతో ఇక్కుర్తి నుండి శర్బనాపురం వెళ్తున్న లారీ సోమవారం రాత్రి సమయంలో పైపులైన్ కోసం తీసిన గుంతలు కనపడకపోవడంతో బొగ్గులోడుతో వస్తున్న లారీ బోల్తాపడడంతో పెద్ద పెను ప్రమాదం తప్పింది. లారీలో ఉన్న డ్రైవర్ కు క్లీనరుకు ఎలాంటి ప్రాణహాని జరగలేదు. పైప్లైన్ కోసం రోడ్డు పక్కన గుంతలు తయడంతో గ్రామాల ప్రజలు ఆర్ అండ్ బి అధికారులు ఏం చేస్తున్నారని అంటున్నారు ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు పర్మిషన్ లేకుండా తీయవద్దని సూచనలు తెలపాలి



# ప్రమాదాల నుండి భద్రత కోసం స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 05(ప్రజాజ్యోతి):ప్రమాదాల నుండి ప్రాణాలను రక్షంచుకోవడానికి స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ ఎంతో ఉపయోగపడుతుందని స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ జోనల్ హెడ్ మణికంఠ, ప్రముఖ గాయకుడు,బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న, నల్లగొండ డిసిఎంఎస్ చైర్మన్ బొళ్ళ వెంకట్ రెడ్డి లు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ సమీపంలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆఫీసును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. అత్యవసర సమయంలో ప్రతి ఒక్కరికి ఉపయోగపడే పాలసీ ఇది ఒకటే అని అన్నారు. జీవితంలో ఎలాంటి సంఘటనలు జరిగిన స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ భద్రత తీసుకుంటుందని తెలిపారు. హాస్పటల్లో అయ్యే ఖర్చులు 20 నుండి 30 లక్షల వరకు ఈ ఇన్సూరెన్స్ భరిస్తుందని తెలిపారు. ఈ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ 2006లో 22 కోట్లతో ప్రారంభించి 2025 నాటికి 16 వేల కోట్ల వరకు ఇన్సూరెన్స్ జరిగిందని తెలిపారు. 2026 సంవత్సరం ముగిసే లోపు 20వేల కోట్లకు పైగా వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం జీఎస్టీ తీసివేయడం జరిగిందని అన్నారు. ఒక మనిషికి ఏదైనా జరిగి ఒకసారి హాస్పిటల్ కి వెళితే లక్షల్లో ఖర్చు అవుతుందని, ఆ భారాన్ని మొత్తం స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ భరిస్తుందని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 850 ఆఫీసులో ఉన్నాయని 15 కోట్ల మంది



మీ పాలసీని తీసుకున్నారని అన్నారు.స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆఫీసును సూర్యపేట లో ప్రారంభించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో టాటా లైఫ్ మేనేజర్ వెంకట్ రెడ్డి,నలగొండ బ్రాంచ్ మేనేజర్ ప్రసాద్,రామారావు, సూర్యాపేట స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ మేనేజర్ బచ్చులకూరి విక్రమ్, పాస్టర్ దుర్గం ప్రభాకర్, దోరేపల్లి ప్రభాకర్, ఎస్ఎంలు, ఏడిఎం లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**నిడమానూరు,జనవరి 05(ప్రజాజ్యోతి)**





: నల్గొండ జిల్లా కేంద్రంలో జనవరి 2,3వ తేదీలలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో నిడమనూరు ఆదర్శ పాఠశాలలకు చెందిన పదవ తరగతి సీనియర్స్ విభాగంలో కే.వెంకట్, 8వ తరగతి జూనియర్స్ విభాగంలో ఈ. పవన్ కుమార్ మొదటి బహుమతి జిల్లా డీఈవో చేతుల మీదుగా పొందారు . అదేవిధంగా జనవరి 7,8 ,9 తేదీలలో కామారెడ్డి లో జరిగే రాష్ట్ర స్థాయికి ఎంపికైనారు. అదేవిధంగా పాఠశాలకు చెందిన ఐ. పృద్వితేజ 9వ తరగతి సీనియర్స్ విభాగంలో 3వ బహుమతి, జూనియర్స్ విభాగంలో ు. శ్రీ లక్ష్మ తేజ 8వ తరగతి 2వ బహుమతి గెలుపొందారు.విధ్యార్థిని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి.నిర్మల, సైన్స్ ఉపాధ్యాయులు సైదులు, నరేష్ కుమార్, వెంకటేశ్వర్లు, సంధ్య , చంద్రశేఖర్ , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ,విద్యార్థులను తదితరులు పాల్గొన్నారు .






# సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌గా వి.సునీత బాధ్యతలు స్వీకరణ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 05(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్‌గా నూతనంగా నియమితులైన వి.సునీత సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఆమె సత్తుపల్లి డిపో నుండి సూర్యాపేటకు బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా డిపో కార్యాలయంలో సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం మేనేజర్ మాట్లాడుతూ,ప్రయాణికులకు సురక్షతమైన,సమయపాలనతో కూడిన నాణ్యమైన రవాణా సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఆర్టీసీ సేవలపై ప్రజల నమ్మకాన్ని మరింత పెంచేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తామని అన్నారు.



## సూర్యాపేట పట్టణ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా గోవర్ధన్ ఎన్నిక

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 05(ప్రజాజ్యోతి):సూర్యాపేట పట్టణ ఆర్టిస్టు అధ్యక్షులుగా గోవర్ధన్ ఎన్నికయ్యారు. సోమవారం



స్థానిక మిర్చి యార్డులో జరిగిన ఎన్నికలలో గోవర్ధన్ గెలుపొందినట్లు ఎన్నికల నిర్వాహకులు భాస్కర్, మన్సూర్, ఖదీర్, సత్యం రాజు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గోవర్ధన్ మాట్లాడుతూ పట్టణంలో ఆర్టిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.అనంతరం గోవర్ధన్ ను ఘనంగా సన్మానించారు.సంఘ నూతన అధ్యక్షులుగా గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మనారాయణ, కోశాధికారిగా మధు,ఉపాధ్యక్షులుగా విష్ణు శేఖర్,హమీద్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,బిక్షం,లింగరాజు,సీతారాం పాల్గొన్నారు.

## అక్షర దీపం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

గరిడేపల్లి,జనవరి 05(ప్రజా జ్యోతి):

విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని అక్షర దీపం ఫౌండేషన్ ప్రతినిధులు అన్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ ఫౌండేషన్ అండగా ఉంటుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల ను నిర్వహిస్తామని తెలిపారు.సోమ వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముప్పాల సువర్ణ మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. చదువులకు పేదరికం అడ్డుకాకూడదని విద్యార్థులను ఎంతో ప్రోత్సహిస్తూ చేయూతనందిస్తున్న దాతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో అక్షర దీపం ఫౌండేషన్ ప్రతినిధులు,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ సొంత నిధులతో గుర్రపు డెక్క తొలగింపు పనులను పరిశీలించిన గోలి పింగల్ రెడ్డి, పొట్టోల శ్యామ్ గౌడ్







బీబీనగర్,(ప్రజాజ్యోతి) జనవరి05 :బీబీనగర్ మండల కేంద్రలో ఈరోజు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన సొంత నిధులతో భూనాదిగాని కాలువలోని గుర్రపు డెక్క ఆకును జేసిబీలతో తొలగిస్తున్న సంధర్భంగా పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ,పోట్టోళ్ళ శ్యామ్ గౌడ్ బునాది కాలువలో గుర్రపు డెక్క ఆకు పెరగడంతో ఆయకట్టు పొలాలకు వెళ్లే నీటి ప్రవాహం అంతరాయం ఏర్పడడంతో అట్టి ఆకును తీసి రైతులకు చివరి ఎకరం వరకు నీరు అందేలా ఏర్పాట్లు చేయాలనీ పిలుపునిచ్చారు. రైతుల సంక్షమం కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి ,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ , మక్త అనంతరం సర్పంచ్ ధర్నాబోయిన కిలందర్ ,రాఘవాపూర్ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ , జంగయ్య ,బింగి ఐలయ్య ,బసవ రెడ్డి ,రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కమలా నెహ్రూ ఆసుపత్రిలో వైద్యుల కొరత




**ఖాళీగా ఉన్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ల భర్తీ చేయాలి**

**వైద్య రంగ అభివృద్ధికి ఎమ్మెల్యే కుందూరు**

**జయవీర్ రెడ్డి ప్రత్యేక చొరవ**

**నర్సింగ్ కళాశాల పనులు వేగవంతం చేయాలి**

**నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి**

**నాగార్జునసాగర్ జనవరి 5 ప్రజా జ్యోతి**

నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యంగా ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అసెంబ్లీ వేదికగా తన గళాన్ని వినిపించారు సాగర్ ప్రాంతంలోని కమలా నెహ్రూ ఆసుపత్రి అభివృద్ధి,అలాగే,సిబ్బంది కొరత మరియు మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన సోమవారం అసెంబ్లీలో పలు కీలక విజ్ఞప్తులు చేశారు,సాగర్ డ్యామ్ నిర్మాణ సమయంలో,అంటే 1963లో ప్రారంభమైన కమలా నెహ్రూ ఆసుపత్రి ప్రస్తుతం 100 పడకల స్థాయికి చేరుకున్నప్పటికీ,కానీ ఇక్కడ తగినంత మంది వైద్యులు,సిబ్బంది లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనరు ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు,ప్రస్తుతం ఆస్పత్రిలో ఆస్పత్రిలో అసిస్టెంట్ సర్జన్లు జనరల్ మెడిసిన్ అనస్థీషియా,నిపుణ ులు,ఈ .ఎన్.టి (జుచీ) వైద్యులు,రేడియో గ్రాఫర్లు మరియు ఈ.సి.జి (జుజ+) టెక్నీషియన్ల అవసరం ఎంతో ఉందని ఆయన వివరించారు, నియోజకవర్గంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు సంబంధించి ఇప్పటికే ప్రతిపాదనలు ఉన్నాయని,దీనిపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని జయవీర్ రెడ్డి గుర్తు చేశారు, ఇప్పటికే అందుబాటులో ఉన్న భవనాలకు అవసరమైన మరమ్మతులు చేపట్టేందుకు నిధులు విడుదల చేస్తే త్వరలోనే నర్సింగ్ కళాశాల కార్యరూపం దాలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు,

# హామీల అమలులో సర్పంచ్ ముందడుగు

## గ్రామంలో విద్యుత్ లైట్ల ఏర్పాటు

**గరిడేపల్లి,జనవరి 05(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ గ్రామాభివృద్ధిలో ముందడుగు వేశారు.గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీల్లో నూతనంగా విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయించారు.రాత్రి వేళల్లో వెలుతురు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలకు ఈ లైట్లు ఎంతో ఉపయుక్తంగా మారాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు,వృద్ధులు, విద్యార్థులు సురక్షతంగా రాకపోకలు సాగించేందుకు వీలు కలిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ బచ్చలకూరి శ్రీను తెలిపారు.



